# సమర్పణ యొక్క ఉన్నతస్థితి - శ్వాస-శ్వాసలో స్మృతి ..... 25-1-69

అవ్యక్తస్థితిలో స్థితులై అవ్యక్తుడిని వ్యక్తంలో చూడండి. ఈరోజు ఒక ప్రశ్న అడుగుతున్నాను సర్వ సమర్పణ అయ్యారా? (సర్వ సమర్పణ అయిపోయే ఉన్నాం) అందరి ఆలోచన ఇదేనా లేక కొందరి ఆలోచనా? సర్వ సమర్పణ అని దేనిని అంటారు? సర్వంలో ఈ దేహం యొక్క అభిమానం కూడా వస్తుంది. దేహం తీసుకుంటే ఇవ్వాలి కదా! కానీ దేహాభిమానాన్ని వదలి సమర్పణ అవ్వాలి. మీరు ఏమని భావిస్తున్నారు? దేహాభిమానం నుండి కూడా సంపూర్ణ అర్పణ అయ్యారా? చనిపోయారా లేక చనిపోతూ ఉన్నారా?

1. దేహ సంబంధాలు మరియు మనస్సు యొక్క సంకల్పాలలో కూడా మీరు ఆత్మ అవ్వాలి. ఈ దేహాభిమానం పూర్తిగా తెగిపోవాలి. అప్పుడే సర్వ సమర్పణమయ జీవితం అంటారు. ఎవరైతే సర్వస్వత్యాగి, సర్వ సమర్పణమయ జీవితం కలిగినవారు ఉంటారో వారికే సంపూర్ణస్థితి యొక్క మహిమ చేయబడుతుంది మరియు ఎప్పుడైతే సంపూర్ణంగా అవుతామో అప్పుడే మనం వెంట వెళ్ళగలము. శరీరరూపంలోనా లేక ఆత్మరూపంలోనా? వెంట వెళ్ళాలి అనుకున్నారు కదా మరి అలా ఎందుకు చేయలేదు? మీరు ఆదిలో సంకల్పం చేసారు కదా! బాబా వెళ్ళిపోతే మేము కూడా వెంట వెళ్ళిపోతాము అని. మరి అలా ఎందుకు చేయలేదు? ఇది కూడా ఒక స్నేహం మరియు ఇతర సాంగత్యాలు వదలి ఒకే సాంగత్యం జోడించడానికి ఇది గొలుసు వంటిది. అంతిమ సమయానికి గుర్తు. అప్పుడు అన్నారు కదా మరి శరీరాన్ని ఎందుకు వదలలేదు, వదలగలరా? ఇప్పుడు వదలాలనుకున్నా వదలలేరు కూడా. ఎందుకంటే ఎప్పటి వరకు మీ శరీరంతో కర్మలఖాతా పూర్తి అవ్వదో అప్పటి వరకు శరీరాన్ని వదలలేరు. యోగం ద్వారా అయినా లేక భోగం ద్వారా అయినా తప్పకుండా కర్మలఖాతా పూర్తి చేసుకోవాలి. ఏదైనా కఠినమైన కర్మలఖాతా మిగిలిపోతే ఈ శరీరం ఉంటుంది. వదలలేరు. మీరు అయితే సమర్పణ అయిపోయారు కానీ ఇప్పుడు సమర్పణస్థితి ఉన్నతంగా అయ్యింది. ఎవరైతే శ్వాసశ్వాసలో స్మృతిలో ఉంటారో వారినే సమర్పణ అయిన వారు అని అంటారు. ఒక శ్వాస కూడా విస్మృతిలో ఉండకూడదు. ప్రతి శ్వాసలో స్మృతి ఉండాలి.

మరి అలా ఉన్నవారి గుర్తు ఏమిటి? వారి ముఖంలో ఏమి కనిపిస్తుంది? వారి ముఖం ఎలా ఉంటుందో తెలుసా? వారి ముఖం హర్షితంగా ఉంటుంది. హర్షితముఖత తప్ప ఇంకేమైనా ఉంటుందా? ఎవరు ఎంత సహనశీలంగా ఉంటారో వారిలో అంత శక్తి పెరుగుతుంది. 2. ఎవరికైతే శ్వాసశ్వాసలో స్మృతి ఉంటుందో వారిలో సహనశీలత ఉన్న కారణంగా 1.హర్షితస్థితి 2.శక్తి కనిపిస్తాయి. వారి ముఖంలో నిర్బలత ఉండదు. ఎలా చేయము? ఏమి అవుతుందో...... ఇలా బలహీన మాటలు వారి నోటి నుండి రావు. మనస్సులో వస్తే నోటితో వస్తాయి. కనుక మనస్సులో కూడా రాకూడదు. 3. మన్మనాభవ! మరియు మధ్యాజీభవ! మన్మనాభవ యొక్క అర్థం చాలా గుహ్యమైనది. ఎలా అయితే ప్రతీ సెకను డ్రామానుసారం జరుగుతుందో అలాగే మనస్సు యొక్క స్థితి సదా డ్రామా యొక్క పట్టాలపై నడవాలి. కొంచెం కూడా చలించకూడదు. సంకల్పంలో మరియు మాటలో కూడా చలించకూడదు. డ్రామా యొక్క పట్టాలపై నడుస్తూ ఉండాలి. ఇలా నడుస్తున్నారు కానీ అప్పుడప్పుడు ఆగిపోతున్నారు. మాట అప్పుడప్పుడు చలిస్తుందా! మనస్సు యొక్క స్థితి చలిస్తుంది మరలా మీరు పట్టుకుంటున్నారు. ఇది కూడా ఒక మచ్చ

Created by Universal Document Converter

లాంటిది. మంచిది, ఇప్పటికీ కూడా ఒక విషయం మాట వరకు వస్తుంది, ప్రత్యక్షంగా అయితే రావటంలేదు. ఏ విషయం వాక్కు వరకు వచ్చింది? డ్రామా యొక్క ఢాలు గురించి చెప్పాను కదా, అదే విషయం. మరో విషయం కూడా చెప్తున్నాను. అది ఏమిటంటే ఇప్పుడు సమయం సమీపంగా వస్తుంది కనుక సమయానుసారంగా అంతర్ముఖీ స్థితి, వాణీకి అతీతమై, అంతర్ముఖియై, కర్మణాలో ఉంటూ అవ్యక్త స్థితిని ధారణ చేసే స్థితి కనిపించాలి. అది ఇప్పుడు లోపంగా ఉంది. వ్యవహారం కూడా జరగాలి మరియు ఈ స్థితి కూడా ఉండాలి. ఈ రెండూ కలిసి సమానంగా ఉండాలి. ఇప్పుడు దీనిలో లోపం ఉంది. ఇప్పుడు సాకార బాబా అవ్యక్తస్థితి స్వరూపంలో స్థితులై ఉన్నారు కనుక పిల్లలైన మీరు కూడా అవ్యక్తస్థితిలో స్థితులైతే అవ్యక్త సంభాషణ యొక్క అలౌకిక అనుభవం చేసుకుంటారు. వర్తమాన సమయంలో ఇంకో ముఖ్య విషయం కూడా చెప్తున్నాను. అది కూడా మీలో ఉండాలి. అది ఏమిటి? ఎవరికైనా వస్తుందా? ఆ విషయం గురించి ముఖ్యంగా సాకార రూపంలో కూడా చెప్తూ ఉండేవారు. అమృతవేళ మేల్కోవాలి. అమృతవేళ యొక్క వాయుమండలం ఇలాగే ఉంటుంది. సాకారంలో అమృతవేళ బాబా పిల్లలకి దూరంగా ఉన్నా కూడా ఆత్మిక సంభాషణ చేసేవారు. కానీ ఇప్పుడు బాబా అమృతవేళ చక్రం తిరగడానికి వస్తే ఆ వాయుమండలం కనిపించలేదు. ఎందుకు? అలసిపోయారా? అమృతవేళ యొక్క ఈ అలౌకిక అనుభవంలో అలసట దూరమవుతుంది. కానీ ఈ లోపం కనిపిస్తుంది. బాప్‌దాదా ఇదే శుభకోరిక ఉంది. త్వరత్వరగా ప్రతి పిల్లవాడు ఈ అవ్యక్త అనుభవం చేసుకోవాలి అని. మీరు ఎలా అయితే సాకారంలో సాకారంగా కలుసుకొనేవారో అలాగే ఆకారిస్థితి కూడా తయారవుతుంది. ఇప్పుడు ఎంతెంత అవ్యక్త ఆకారిస్థితిలో స్థితులవుతారో అంతగానే అలౌకిక అనుభవం చేసుకుంటారు.